కర్నూలు । నంద్యాల
వార్త
23 ఆగస్టు , 2022 మంగళవారం పేజీలు 4

# నగరంలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు..

**: నేర నివారణే లక్ష్యంగా పని చేయాలి.. గస్తీని ముమ్మరం చేయాలి.**
**: విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్**



**కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఆదివారం అర్ధరాత్రి నగరంలోని పలు పోలీసు స్టేషన్ల పరిధులలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆకస్మిక తనిఖీలు చేపట్టి విస్తృతంగా పర్యటించారు. కర్నూలు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ , కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధులలోనిజోహారాపురం, అమ్మవారి శాల, జమ్మిచెట్టు, రాంబోట్ల దేవాలయం, గని గల్లీ, ఉస్మానియ కాలేజ్, మాసుమ్ భాషా దర్గా, కోత్తపేట, చిల్డ్రన్స్ పార్క్, బాలజీ హాస్పిటల్, స్టేట్ బ్యాంక్ సర్కిల్, అబ్దుల్లా ఖా న్ ఎస్టేట్, రైల్వేస్టేషన్, అశోక్ నగర్, సాయిబాబా గేరి, వడ్డేగేరి, పూలబజార్‌లలో జిల్లా ఎస్పీ గారు ఆకస్మి కంగా పర్యటించి తనిఖీలు నిర్వ హించారు. నేరాల నివారణకు రాత్రి పూట గస్తీ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు పలుసూచనలు చేశారు. సాయంత్రం 7 గంటల నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత 1 గంట వరకు పట్టణంలో చురుగ్గా గస్తీ నిర్వహించాలన్నారు. మందుబాబులు రాత్రి 10 తర్వాత బహిరంగంగా మద్యం సేవిస్తూ తిరిగే వారి పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు ఒంటరిగా వెళ్లే విధంగా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల ఫోన్స్ కాల్స్ పట్ల ఏంత సమయంలో స్పందిస్తున్నారనే విష యాల గురించి అడిగి తెలుసుకున్నారు. సిసికెమెరాల పనితీరును, నిమజ్జనానికి తీసుకు వేళ్ళే విగ్రహాల ఊరేగింపు ప్రాంతా లను కూడా పరిశీలన చేశారు. జిల్లా ఎస్పీతో పాటు కర్నూలు త్రీ టౌన్ సిఐ తబ్రేజ్ , కర్నూలు టు టౌన్ సిఐ శ్రీనివాసులు ఉన్నారు.

# నిరీక్షణ తప్పదా..!

- ప్రభుత్వ అసుపత్రి నందు నిరీక్షణ తప్పదా
- ఓపి దొరికేసరికి పుణ్యకాలం కాస్త పూర్తిఅవుతుంది

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 22, ప్రభాతవార్తః** కర్నూలు అసుపత్రి నందు ఉదయం ఓపి దొరికేసరికి పుణ్యకాలం కాస్త పూర్తిఅవుతుందని గడిచిన కొంతకాలం నుంచి జిల్లాలోని నలుమూలల నుంచి వస్తున్న ప్రజలు ఓపి తీసుకోవాలంటే క్యూలో నిలబడి రెండుమూడు గంటలపాటు నిలుచుకోవాల్సి వస్తుంది. 12 తరువాత ఓపి డాక్టర్ల దగ్గరకు పోయే సరికి డాక్టర్ల దగ్గర లైన్ పెరుగుతుంది తరువాత డాక్టర్ ఎక్స్ రే ల్యాబ్‌కు రాసేసరికి అవన్ని రిపోర్టులు వచ్చేసరికి డాక్టర్ కూడ వెళ్లిపోతారు. వైద్యం కూడ దొరకక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇతర ఊర్ల నుంచి వచ్చిన ఓపి పెషేంట ్లకు కూడ చాల కష్టంగా మారింది. పెద్దలు సూపరింటెండెంట్ దీనిపై స్పందించి ఓపి కౌంటర్ల పెంచడం చేస్తే రోగులకు ఇబ్బంది ఉండదని పలుచుట్టు పక్కల గ్రామాల వచ్చే పెషేంట్లు కోరుతున్నారు.



# మత్తుమత్తులో... మత్తుమత్తుగా..!

- గుప్పుగుప్పుకు గంజాయిలో ఆనందం
- గంజాయికి బానిసలైన యువత
- కొండల గట్లలో గంజాయి పెంపకాలు
- పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు రవాణా




దమ్మురేదమ్ విత్‌గాయ్‌హామ్... మత్తుమత్తులో యువత. గంజాయి పీల్చి . గుప్పుగుప్పుగా పీల్చే గంజాయి ఆనందంలో మునిగితేలుతున్నారు. తాత్కాలిక ఆనందం కోసం నిండైన జీవితాలను సర్వనాశం రొంపిలో పేర్కొపోతున్నారు. తల్లిదండ్రుల గుండెల్లో తీరని అరని మంటలను రగిలిస్తున్నారు. సమాజంలో అతిచెడ్డ అలవాటు గంజాయి. కొంతమంది యువత గంజాయిని ఎంజాయిచేస్తున్నారు. మత్తులో ఊగుతూ మాయలోకం లోకి తులతూగుతున్నారు. గంజాయి తాగడం వల్ల తమభవిష్యత్తును నాశనం అవుతున్న తెలిసికూడ ఈదుర అలవాట్లకు అలవాటుపడ్డారు.

● వివరాలు 2లో

**నంద్యాల క్రైం, ఆగష్టు 22, ప్రభాతవార్తః** ఉమ్మడి జిల్లాల్లో ఈసంస్కృతి దావనంలా వ్యాపించింది. కొండల్లో, కొండగట్ట నడుమ గుట్టుచప్పుడు కాకుండా గంజాయి ఆకుల పెంపకాలకు సాగిచేస్తున్నారు. వీరికి కొందరు మండల నేతల సపోర్టు పుస్కలంగా ఉంది. కొండల శివారుల్లో సంగమేశ్వరం, బైర్లూటి, నాగలూటి, శ్రీశైలం అటవీ ప్రాంతాల్లో గుండ్ల బ్రహ్మేశ్వరం, నల్ల మల దట్టమైన ప్రాంతాల్లో ఈగంజాయి పెంపకాల సాగుచేస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి గంజాయిని పట్టణాలకు రహస్యంగా తరలిస్తున్నట్లు అక్కడి ప్రాంత సమాచారం. ఉమ్మడి రాష్ట్రాలు కలిసి ఉన్నప్పుడు దట్టమైన అడవి ప్రాంతాల నుంచి అధికంగా ఇతర రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేసే వారు. ఇదే క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు గంజాయిని రహస్య ంగా తరలించేవారు. అధికంగా కర్నూలు జిల్లాల్లోని దట్టమైన ప్రదేశాల్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు ప్రజల బహిరంగా ప్రజలు చర్చించుకుంటు న్నారు. 20 సంవత్సరాల యువత నుంచి 50 సంవత్సరాల వయసుపడిన వృద్దులు గంజాయికి అలవాటుపడ్డారు. గంజాయి అలవాటులో వారికి తెలియ కుండా ప్రమాదమైన జబ్బులబారీనపడి అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. గంజాయి, గుట్కా నిషేద విక్రయాలు అయినప్పటికి ఈ వ్యాపా రాలు గుట్టుచప్పుడుగా సాగిస్తున్నారు.

# సంక్షేమ పథకాలు అందకుంటే.. తమకు తెలియజేయండి

- చెట్నహళ్ళిలో రెండోరోజు కొనసాగిన గడప-గడపకు మన ప్రభుత్వం

**చెట్నహళ్ళి(మంత్రాలయం), ఆగష్టు 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందకుంటే తమకు తెలియజేయాలని ఎంఎల్ఏ, వైసిపి జిల్లా అధ్యక్షులు వై.బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెట ్నహళ్ళి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండోరోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా అంటూ ప్రజలను అడిగారు. ప్రభుత్వం ఇంటిస్థలాలు మంజూరు చేసినా ఎందుకు నిర్మించుకోలేదంటూ ప్రశ్నించారు. గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి ఎంఎల్ఏ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ వీరనాగప్ప ఆధ్వర్యంలో ఎంఎల్ఏను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్ర, ఇంఛార్జ్ ఎంపిడిఓ ప్రభావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, ఏపిఎం జయశ్రీ, ఏపిఓ తిమ్మారెడ్డి, పిఆర్‌జెఈ నరసింహులు, డిటి రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ అల్లింగప్ప, గంగుల వెంకటేష్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్ర కేసరి.. టంగుటూరి.. సాహసమే ఊపిరి

- భావితరాలకు స్ఫూర్తిదాయకం.. ప్రకాశం పంతులు జీవితం..
- బ్రిటీష్ వారిని వణికించిన ఆంధ్ర సింహం..
- నేడు ప్రకాశం పంతులు 150 జయంతి..



**కోసిగి, ఆగష్టు 22, ప్రభాతవార్త :** "రండి రా..దమ్ముంటే కాల్చండి రా" అంటూ బ్రిటిష్ వారిని వణికించిన ఆంధ్ర సింహం టంగుటూరి ప్రకాశం పంతులు.. దేశ స్వాతంత్ర్య సమరానికి సర్వస్వం అర్పించిన నిస్వార్థ జీవి టంగుటూరు ప్రకాశం.. ఆయన ధైర్య సాహసాలకు ప్రజలు ఆయనను 'ఆంధ్రకేసరి' అని పిలిచేవారు..పుట్టిన చోటుకి శతాబ్దాల విశిష్ట చరిత్రను ఆస్థిగా ఇచ్చిన ధీశాలి టంగుటూరి ప్రకాశం పంతులు.. అతి సాధారణ కుటుంబంలో ఆగష్టు 23, 1872న ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వినోదరాయునిపాలెంలో గోపాలకృష్ణయ్య, సుబ్బమ్మల తొలి సంతానంగా జన్మించిన ప్రకాశం అసాధారణ ప్రతిభతో మెరిసాడు... చిన్నతనంలో తండ్రిని పోగొట్టుకున్న ప్రకాశం దారిద్ర్య జీవితాన్ని అనుభవించారు.. సాహసమే ఊపిరిగా చేసుకుని పట్టుదలతో, ధైర్య సాహసాలతో బ్రతకడంనేర్చుకున్నారు. ముఖ్యంగా విద్యా రాజకీయ రంగాల్లో రాష్ట్ర ప్రతిష్టతను ఇనుమడింపజేసే చరిత్రను సొంతం చేసుకున్నారు..ఉపాధ్యాయులు హనుమంతరావు ప్రోత్సాహంతో మద్రాసులో న్యాయశాస్త్రం అభ్యసించారు.. 1907లో లండన్‌లో బారిస్టర్ చదువు పూర్తి చేసి ప్రాక్టీస్ పెట్టి కీర్తిని గడించారు.. అంతే కాక రాజమహేంద్రవరంలో న్యాయవాదిగా పుష్కలంగా ధనార్జన చేసారు.. 14 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసిన తర్వాత స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు.. ఆయన పత్రికా నిర్వాహకునిగా, న్యాయవాదిగా ఉన్నత శిఖరాలను అధిరోహించారు.. ఇందులో భాగంగా 'స్వరాజ్య' పత్రికను నెలకొల్పారు..1937వ సంవత్సరం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రాజాజీ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా పనిచేసారు..ఆయన రూపొందించిన సమగ్ర నివేదిక జమీందారి రద్దు చట్టానికి ప్రధాన సాధనమైంది..కారాగారంలో ఉన్నప్పుడు నా 'జీవితయాత్ర' అనే స్వీయ చరిత్రను రచించారు.. స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమీషన్ వ్యతిరేక ఆందోళనలో బ్రిటిష్ సైనికుడి తుపాకికి గుండెని చూపి కాల్చుమన్న ధైర్యశాలి.. ఈ సంఘటనతో ఆంధ్రకేసరిగా ప్రసిద్ధికెక్కారు.. అనేక సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు.. జైలులో ఉండగానే 'మోనిటరీ సిస్టమ్ ఆఫ్ ది వరల్డ్', ఇండియన్ మానిటరీ సిస్టమ్ అనే రెండు పుస్తకాలను రచించారు.. 1953లో కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు మొదటి ముఖ్యమంత్రి అయ్యారు.. 01.10.1953 నుంచి 18.11.1954 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసారు..ఈయన హయాంలోనే విజయవాడ వద్ద కృష్ణానదిపై బ్యారేజ్ నిర్మాణం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పాటు మొదలైనవి వీరి కృషి ఫలితమే అని చెప్పవచ్చు.. అందుకే కృష్ణాబ్యారేజీని ప్రకాశం బ్యారేజీగా నామకరణం చేసారు..విద్యావేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, ఉత్తమ పరిపాలనాదృక్షుడిగా ప్రకాశం జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం..

**"ఓ..యువతా : ఆ మహనీయున్ని మరువక ఆయన అడుగుజాడల్లో మనమందరం నడుద్దాం.. అవినీతిని, అరాచకాలను, దుర్మార్గాలను అంతం చేసి దేశాన్ని శాంతి మార్గంలో నడుపుదాం.. అప్పుడు ఆయనకు ఆత్మశాంతి చేకూరుతుంది..**

# గడప గడపకులో వచ్చిన సమస్యల పరిష్కారానికి ఖర్చు చేయాలి

**: సచివాలయానికి రూ.20 లక్షల నిధులు.. జిల్లాకు రూ. 130 కోట్లు మంజూరు**
**: స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదు : జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**



**కర్నూలు, ఆగష్టు 22, ప్రభాతవార్త :** ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున జిల్లాకు రూ. 130 కోట్లు మంజూరు అయ్యాయని, గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ఈ నిధులను ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ఎంపీడీఓలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి కలెక్టర్ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేల దృష్టికి వచ్చిన సమస్యలకు సంబంధించిన పనులను ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు .ఈ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు .ఏపీ ఆన్లైన్ లీగల్ కేస్ కోర్టు మేనేజ్మెంట్ సిస్టం లో భాగంగా కోర్ట్ కేసుల నిర్వహణ ఆన్లైన్ అయింద న్నారు..హైకోర్టు కేసులకు సంబంధించిన కేసుల వివరాలను సంబంధిత జిల్లా అధికారుల లాగిన్ లకు పంపడం జరుగుతోందని, ఆయా శాఖల అధికారులు ఈ వివరాలపై వెంటనే స్పందించి తదుపరి చర్య తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. సచివాలయాల్లో సర్వీసులు పెరిగేలా జిల్లా, మండల స్థాయి అధికారులు తనిఖీలు చేయాలని, అయితే ఆ తనిఖీలు మొక్కుబడిగా ఉండకూడదని, లోతుగా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకు సంబంధించి ఒక యాప్ రూపొందించడం జరుగుతోందని, ఇందులో తనిఖీ వివరాలు నమోదు చేయాలని సూచించారు.. స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదని కలెక్టర్ ఆదేశించారు.. ఒకే ఆఫీసు నుంచి రెండు దరఖాస్తులు రీఓపెన్ అయితే సదరు అధికారులను కలెక్టరేట్ కు పిలిపించాలని కలెక్టర్ ఆదేశించారు.. కన్సిస్టెంట్ రిథంస్ యాప్ లో ఏఎన్ఎం, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్ల చే పాఠశాలల తనిఖీ పక్కాగా జరిగేలా ఓఐవీ లు, ఎంపిడిఓ లతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో నాసర రెడ్డి ని ఆదేశించారు..70 సచివాలయాల్లో ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్ జీరోగా ఉందని, ఈ రోజు సాయంత్రానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంపీడీవో లను కలెక్టర్ ఆదేశించారు.

# మున్సిపల్ కార్యాలయంలో అవినీతి బాగోతం ఎమ్మెల్యేకు పట్టదా?

- టౌన్ ప్లానింగ్ విభాగంలో రూ.10 కోట్ల అవినీతి
- ఉద్యోగులను సస్పెండ్‌చేసి చేతులు దులుపుకోవడం కరెక్టుకాదు : మాజీ ఎమ్మెల్యే



**నంద్యాల విద్య, ఆగష్టు 22, ప్రభాతవార్తః** నంద్యాల మున్సిపాలిటిల గతవారం రోజులుగా మీడియాలో వస్తున్న వరుస కథనాలు అందిస్తుంటే నలుగురు అధికారులపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారంటే మున్సిపల్ కార్యాలయంలో ఎంత అవినీతి జరుగుతుందో అర్థం అవుతుందని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలో ఇంత అవినీతి బాగోతం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. కేవలం మొక్కుబడిగా మున్సిపల్ ఉద్యోగులపై వేటువేశారని విచారణ జరపకుండానే ఏతప్పు చేయకుండా కొందరిని సస్పెండ్ చేయడం విచారకరమన్నారు. ఏవరి ప్రాధ్బలం లేకుండా ఈస్థాయిలో మున్సిపాలిటిలో అవినీతి జరిగిందంటే వారి వెనుక ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధుల బాగోతం బయటకురావాలని పేర్కొన్నారు. గత 14 సంవత్సరాలుగా మున్సిపాలిటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంలో అవకతవకలు జరుగుతున్నా ఏవరికి ముట్టాల్సిన ముదుపులు వారికి ముట్టడంతో అవినీతి యదేచ్ఛగా జరిగిపోతుందన్నారు. గతమూడు సంవత్సరాలుగా నంద్యాల మున్సిపాలిటి వాటర్‌వర్క్సు ప్రణాళిక విభాగం కోట్ల రూపాయలు చేతులుమారినట్లు అరోపణలు న్నాయి. వాటిపై విచారణచేసి ప్రజల సొమ్ము మున్సిపాలిటి ఖజానాకు జమచేసి నంద్యాల అభివృద్ధికి ఆ నిదులు ఉపయోగించాలని భూమా బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే అధికారులతో ఏనాడైనా రివ్యూయు సమావేశం నిర్వహించారా అంటూ ప్రశి ంచారు. ఈసారైనా అధికారులతో రివ్యూయుసమావేశం నిర్వహించి నిజనిజాలు ప్రజలముందు ఉంచాలని లేనిచో తాము అన్ని అధారాలతో ప్రజలముందు ఉంచాతామని హెచ్చరించారు. మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ మాబు మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటిల్లో ఎక్కడ చూసిన అవినీతి తాండవం విస్తుందని అధికారులు ప్రజాప్రతి నిధులు కుమ్మకు కావడంతో ఈ అవినీతి జరుగు తుందని అరోపించారు. కౌన్సిలర్ పిచుక నాగా ర్జున, మాజీకౌన్సిలర్ కొండారెడ్డి, టిడిపి నాయకు లు శీలంభాస్కర్‌రెడ్డి, జయసింహారెడ్డి, విశ్వేర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు కలీల్ పాల్గొన్నారు.

# పరిపాలన చేతకాకే.. లోకేష్ అడ్డుకోవం.. అరెస్టుచేయడం

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 22, ప్రభాతవార్తః** రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నర సంవత్సరాల పాలన సైకోని తలపించేలా ఉందని, రాష్ట్రానికి ఒక్కపరిశ్రమ కూడ రాకుండా నిరుద్యోగం పెరిగిపోయిందని మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయని, రాజకీయ హత్యలు పరిపాటిగా మారాయని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడులు అధికమయ్యాయని కర్నూలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. శ్రీకాకుళం జిల్లా పలాసకు వెళ్లకుండా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిని అడ్డుకోవం, అరెస్టుకు పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిచారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసిన నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా వారు విలేఖరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి పిజి నరసింహులుయాదవ్ మాట్లాడుతూ పలాసలో కౌన్సిలర్ ఇంటిని అధికారులు అక్రమంగా కూల్చివేసిన సందర్భంగా వారిని పరామర్శించడానికి వెళ్లిన నారాలోకేష్‌ను అడ్డుకోవడం అప్రజాస్వామికం అన్నారు. కార్య క్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులే నంద్యాల నాగేంద్రకుమార్, పి రవికుమార్, తెలుగుయువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, ప్రధాన కార్యదర్శి పిజి గోపినాథ్, బిసి సెల్ రాష్ట్రకమిటీ సభ్యులు కె మహేష్‌గౌడ్, తిరుపాల్‌బాబు, నందిమధు, రాజుయాదవ్, నగర పార్టీ అధ్యక్షులు గున్నామార్కు, చంద్రకాత్, పార్లమెంట్ అనుబంధ కమిటీ అధ్యక్షులు సత్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నృసింహ స్వామి నామ స్మరణతో మారుమ్రోగిన తుంగతీరం..

- ఘనంగా పల్లకోత్సవం
- అడుగడుగున ఆధ్యాత్మికం...
- స్వామికి చక్రస్నానం..






**కందుకూరు(కోసిగి), ఆగష్టు 22, ప్రభాతవార్త :** తుంగభద్ర నదీతీరం ఆధ్యాత్మికంగా మారింది.. నృసింహస్వామి(ఉరుకుంద ఈరన్న స్వామి) నామ స్మరణతో తుంగభద్రమ్మ పులకరించింది.. జై జై ఈరన్నస్వామి అంటూ నదీ ప్రాంతం మారుమ్రోగింది.. స్వామివారికి భక్తులు అడుగడుగున భక్తితో నీరాజనం పలికారు. ప్రత్యక్ష దైవమైన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామిని సోమవారం కోసిగి మండల పరిదిలోని కందుకూరు గ్రామం వద్ద నున్న తుంగభద్ర నదీకి పుణ్యస్నానాలు(చక్రస్నానాలు) చేయించేందుకు ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ అర్చకులు, భక్తులు పల్లకిలో తీసుకొచ్చారు. శ్రావణమాసంలో నెలరోజుల పాటు పుణ్యక్షేత్రమైన ఉరుకుందులో నిత్యం పూజలు అందుకున్న ఈరన్న స్వామి శ్రావణ మాసానికి చివరి వారమైన సోమవారం కోసిగి మండలం కందుకూరు గ్రామం వద్ద నున్న తుంగభద్ర నదికి పల్లకిలో తెల్లవారు జామునే బయలు దేరడంతో అర్చకులు ఆలయ తలుపులు మూసివేస్తారు. దీంతో దేవాలయంకు వచ్చిన భక్తులు మూసిఉన్న గుడిముందే టెంకాయ కొట్టి తమ ముదుపులు చెల్లించుకుంటారు. ఇక కోసిగి మండలానికి ఈరన్నస్వామి పల్లకిలో వెళ్లడంతో ఆయన వెళ్లె ప్రతి గ్రామంలో ఈరన్న స్వామి భక్తులు స్వాగతం పలికి పండుగ చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కేంద్రమైన కందుకూరు గ్రామంలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించారు. అలాగే నదీతీర గ్రామాలైన అగసనూరు, కడదొడ్డి, లక్ష్మినగర్, కామన్‌దొడ్డి, తదితర గ్రామాలలో ప్రజలు ఈరన్నస్వామికి ఆధ్యాత్మికంగా స్వాగతించి బంధువులతో కలసి పండుగను చేసుకుని సంబరాలు నిర్వహించారు. కందుకూరు గ్రామ సమీపంలోని రామలింగేశ్వర దేవాలయం ప్రక్కన ఉన్న తుంగభద్ర నదీలో వేలాది భక్త జనుల మధ్య వేద పండితులు స్వామివారికి తుంగభద్ర నదిలో జలాభిషేకం చేయించారు. అనంతరం నదిలో పుణ్య స్నానం చేసిన వారికి పాపాలు తొలగిపోతాయని భక్తులు నీటిలో మునకలు వేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్, కందుకూరు గ్రామ పెద్దలైన బెట్టన్నగౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.. కాగా ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో పాటు కోసిగి వైకాపా నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈరన్నస్వామి పల్లకి కందుకూరు గ్రామంలో ఉన్నంతవరకు దేవుడు తమవద్దకు వచ్చాడని భక్తులు వివిద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా పరుగుపందెం, రాళ్లుఎత్తడం, కర్రస్వాము, ఇతర గ్రామీణ క్రీడలను కన్నులవిందుగా చేశారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ ఎరిసావలి ఆధ్వర్యంలో ఎస్ఐ రాజారెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారు పల్లకిలో ఉరుకుందలోని దేవాలయంకు తిరిగి వెళ్లడంతో ఉత్సవాలు ముగిసాయి.

# గండర గండుడు..

**- 170 కేజీల రాతి గుండు, 170 కేజీల ఇసుక సంచిని ఎత్తిన ఘనుడు..**



**కందుకూరు(కోసిగి), ఆగస్టు 22, ప్రభాతవార్త :** బరువులు ఎత్తడంతో పాటు, బలమైన రాతి గుండ్లు ఎత్తి, 170 కేజీల రాతి గుండును ఎత్తడంతో పాటు 170 కేజిల ఇసుక బస్తాను ఎత్తి గండర గండుడు అనిపించుకున్నాడు కర్ణాటక శారదహళ్లికి చెందిన మరియప్పనాయక్ అనే యువకుడు..మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో శ్రావణ మాస ఆఖరి సోమవారం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకోత్సవం పురస్కరించుకుని గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన గ్రామీణ క్రీడా పోటీలు హోరాహోరిగా జరిగాయి..ఇందులో జరిగిన పోటీల్లో 170 కిలోల బరువు ఉన్న రాతి గుండును శారదహళ్లికి చెందిన మరియప్పనాయక్ ఎత్తి ప్రథమ స్థానంలో నిలిచాడు..అలాగే ఇదే పోటీల్లో 170 కిలోల బరువున్న ఇసుక బస్తాను ఎత్తి ప్రథమ స్థానంలో నిలిచాడు..దీంతో గ్రామంలోని యువకులు గండర గండుడు అని నినాదాలు చేసారు.. కాగా ఇదే బస్తాను ఎత్తడానికి పలువురు యువకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.. దీంతో మరియప్ప నాయక్‌ను గండర గండుడు అంటూ బిరుదు ఇస్తూ మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తరుపున మురళీమోహన్‌రెడ్డిలు బెట్టన్నగౌడ్‌ల ఆధ్వర్యంలో రూ.5,116వేల నగదు బహుమతిని అందించారు.. అలాగే ఇసుక బస్తాను ఎత్తడంతో దానికి కూడా రూ.3.116ల నగదు బహుమతిని అందించారు.. అలాగే ఇదే రాతి గుండు ఎత్తే భాగంలో దేవదుర్గకు చెందినపుశురామ్ అనే యువకుడు ద్వితీయ స్థానంలో నిలిచాడు.. వీరికి ఎంఎల్ఎ తరుపున మురళీమోహన్‌రెడ్డి నగదు బహుమతులను అందించారు..ఇకపరుగు పందెంలో హైదరాబాద్‌కు చెందిన రామచ ంద్ర ప్రథమ స్థానంలో రాగా, పెద్దతుంబళంకు చెందిన చిన్న ఎర్రదొడ్డయ్య ద్వితీయ స్థానంలో విజయం సాధించారు.. లాంగ్ జంప్‌లో వందగల్లు గ్రామానికి చెందిన భీమేష్ మొదటి స్థానంలో, కోసిగికి చెందిన ప్రకాష్ ద్వితీయ స్థానంలో వచ్చారు... గెలుపొందిన వీరందరికి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ పెద్ద వైకాపా నాయకులు బెట్టన్నగౌడ్ నేతృత్వంలో వైకాపా మండల ఇంచార్జ్ మురళీమోహన రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందించారు.నాయకులు నాడిగేని నరసింహులు, జగదీష్ స్వామి, కెయి.నరసింహులు, నాడిగేని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

## మత్తుమత్తులో...మత్తుమత్తుగా

**(మొదటి పేజీ తరువాయి)** ప్యాకెట్‌లను తయారుచేసి రూ.50 నుంచి రూ.100 వరకు విక్రయాలు సొమ్ముచేసుకుంటున్నారు. అక్రమసంపాదనకు అలవాటుపడ్డ మాఫీయా గ్యాంగ్ ఈనిషేధిత గంజాయిని వ్యాపారులు మూడు పువ్వులు, ఆరుకాయలుగా వ్యాపారం వర్థిల్లుతుంది. రహస్యంగా గంజాయిని ఫోర్‌వీలర్ వాహనాల్లో, టూవీలర్స్‌లో పట్టణాలకు తరలిస్తున్నారు. ఒకప్పుడు పొరుగు రాష్ట్రాల నుంచి గంజాయి మన రాష్ట్రాలకు రవాణా అయ్యేది. కానీ ఏకంగా కర్నూలు జిల్లాలో గంజాయి రవాణా దావణంలో వ్యాపించింది. గత మూడు నెలల క్రితం కర్నూలు జిల్లా ఓ ప్రాంతం నుంచి పొరుగుజిల్లాలకు గంజాయి తరలిసు_్తన్న ఒక నిందితుడు మూడవ పట్టణ పోలీసులకు పట్టుబడి 5 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. చీకటిల్లో లక్షల్లో జరిగే గంజాయి వ్యాపారాలు నిర్వహిసు _్తన అసలు గంజాయిమాఫీయ గ్యాంగ్ బయటపడలేదు. పోలీసులు గట్టినిఘా ఉన్న రహస్యంగా ఈవ్యాపారాలు సాగిస్తున్నారు. యువతకు ప్రమాదమైన గంజాయి విక్రయాలకు చెక్‌పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పగిడ్యాలలో కార్గో పార్సల్ సర్వీసు ప్రారంభం



**పగిడ్యాల,ఆగష్టు 22,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పగిడ్యాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కర్నూలు రీజియన్ కార్గో పార్సల్ సర్వీసు కేంద్రాన్ని నందికొట్కూరు ఆర్టీసీ డిపో మేనేజర్ నాగేశ్వర్‌రావు, మాజీ జడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పార్సల్ కొరియర్ డోర్ డెలివర్ సర్వీసు ఏర్పాటు చేయడమైనది దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న పాల్గొన్నారు.

## శభాష్.. నగేష్..

**- ఈరన్న 10వేల మంది స్వామి భక్తులకు ఏటా ఉచిత అన్నదానం..**



**కందుకూరు(కోసిగి), ఆగస్టు 22, ప్రభాతవార్త :** శ్రావణ మాసం ముగింపులో భాగంగా చివరి సోమవారం ఉరుకుంద ఈరన్న స్వామి తుంగభద్ర నదిలో చక్రస్నానాలు ఆచరిస్తున్న సందర్భంగా కార్యక్రమానికి వస్తున్న అశేష భక్తులకు కర్నూలుకు చెందిన ఉరుకుంద ఈరన్న స్వామి భక్తుడు ఎరుకల నగేష్ ప్రతి ఏటా ఉచితంగా అన్నదానం చేస్తున్నారు.. కోసిగి మండలంలోని కందుకూరు గ్రామం పరిదిలోని తుంగభద్ర నదీ తీరంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర దేవాలయం వద్ద దాదాపు పదివేల మంది భక్తులకు భోజనాలు అందిస్తున్నారు.. ముఖ్యంగా దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఈ భోజన ఏర్పాట్లు చూస్తున్నారు. ఉరుకుంద ఈరన్న స్వామి తన ఇంటి ఇలవేల్పు అని ఆయన అన్ని సమయాల్లో ఆదుకుంటాడని, తన వ్యాపారం అభివృద్ధి చెందడానికి ఉరుకుంద ఈరన్న స్వామి దయ, కరుణ చూపడం జరిగిందని భక్తుడు నగేష్ విలేకర్లకు తెలిపారు.. అందుకే ప్రతి సంవత్సరం కర్నూలు నుండి తన కుటుంబంతో పాటు ఇక్కడికి వచ్చి ఇలా తమ మొక్కులను చెల్లించుకుంటామని వివరించారు..తామే దగ్గరుండి సేవలను అందిస్తామన్నారు..దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు తన సొంత ఖర్చుతో భోజనం పెడుతున్న కర్నూలు వాసి నగేష్‌ను చూసి అక్కడికి వచ్చిన భక్తులు శభాష్..నగేష్ అంటూ అభినందించారు..

## ఇంటర్ ఎథిక్స్ ఎన్విర్మాంటల్ పబ్లిక్ పరీక్షలు

**నంద్యాల విద్య, ఆగష్టు 22, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షల్లో భాగంగా ఈనెల 24న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యు (నైతికత మానవ విలువలు) 26వ తేదిన పర్యావరణ విద ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు రీజినల్ ఇన్‌స్పెక్షన్ అధికారి గురువయ్యశెట్టి సోమవారం తెలిపారు.ఈపరీక్షలు ఉదయం 10గంటల నుంచి 1గంట వరకు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు చదువుతున్న కళాశాల్లోని ఈపరీక్షలు జరుగుతాయి. నైతిక విలువల పరీక్షకు 1611 మంది విద్యార్థులు, పర్యావరణ విద్య పరీక్షకు 1434 మంది విద్యార్థులు హాజరయ్యేందుకు ఏర్పాట్లను పూర్తిచేశామని తెలిపారు. ఈపరీక్షల నిర్వహణకు సంబంధించి అయా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థ్ధులకు వెంటనే సమాచారం అందించి వారందరు పరీక్షలకు హాజరయే ్య విధంగా చూడాలని ఆయన కోరారు.

## విద్యుత్ చట్టం సవరణ బిల్లును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి-సిపిఐ

**వెల్దుర్తి,ఆగస్టు22,ప్రభాతవార్త :** విద్యుత్ చట్టం సవరణ బిల్లును ప్రభుత్వం వెంటనే ఉపసంహారించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి క్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం ఆయన రైతుసంఘం,సిపిఐ నాయకులతో కలిసి జిఓ నెంబర్ 22 పత్రాలను కాల్చి దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు శాపంగా మారిన విద్యుత్ చట్ట సవరణ బిల్లును వెంటనే ఉపసంహారించుకోవాలని రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఇస్తున్న ఉచితవిద్యుత్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలన్నారు.వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన జిఓను రద్దుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు డి.రాజు, యల్లప్ప, బాలరాజు, వెంకటేశ్వర్లు, గిరి, యల్లరాముడు, చిన్నమాదులు, బాష, అడవిరాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్‌నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి

**గోనెగండ్ల ఆగష్టు 22 ప్రభాతవార్త :** ప్రతి రైతు తాను సాగు చేసిన పంటను తప్పని సరిగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని ఏవో రాజకిశోర్ కోరారు.సోమవారం మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో ఈ క్రాప్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఈక్రాప్ నమోదు వల్ల రైతులకు ఉచిత పంటల భీమా,మద్దత్తు ధర,పంట కోనుగోలు,సున్నా వడ్డీకి రుణాలు,ఇన్‌పుట్ సబ్సీడీ వంటి ప్రయోజనాలు రైతులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అగ్రహారం వీఎఏ మల్లికార్జున గ్రామ రైతులు,వలంటీర్లు పాల్గొన్నారు.



## నేడు జరిగే బంద్‌ను విజయ వంతము చేయండి

**కోవెలకుంట్ల,అగస్టు 22,ప్రభాతవార్త :** నేడు జరిగు బంద్‌ను విజయ వంతము చేయాలని బిసి, ఎస్సి,యస్‌టి మైనార్టి నాయకుడు వంకిరిరామచంద్రుడు అన్నారు.సోమవారము స్థానిక ప్రభుత్వం జూనియర్ కాలేజి విద్యార్థులు,విద్యార్థీనీలతో సమీక్ష సమావేషము నిర్వహించారు.ఈ సందర్బగా రామచంద్రుడు నేడు జరిగే బంద్‌ను అందరు విజయవంతము చేయాలని కోరారు.ఈకర్యాక్రమంలో కత్తి ఓబులేసు. రాజు, మాబు రంగస్వామి, తిమ్మప్ప కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వరిలో పొలంబడి




**కొత్తపల్లె,ఆగస్టు22,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పాలెంచెరువు గ్రామంలో పొలంబడి నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి మహేష్ తెలిపారు.సోమవారం పాలెంచెరువులోని వరిలో పొలంబడి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరినాటు వేసేటప్పుడు వరి కోసలను కొంచెం తుంచి నాటుకుంటే కాండం తొలిచే పురుగును అరికట్టవచ్చని ఆయన రైతులకు సూచించారు.అలాగే వరినాటువేసేటప్పుడు మధ్య మధ్యలో గా ్యప్‌లు విడిచి నాటుకుంటే దోమపోటును అరికట్టవచ్చని అలాగే వరిపై పిచికారి చేసేటప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**బనగానపల్లెరూరల్,ఆగస్టు22,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను బనగానపల్లె నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు అందరివాడు రాముడు ఆధ్వర ్యంలో అభిమానులు మరియు జనసేన పార్టీ నాయకులు భాస్కర్,ప్రసాద్,విక్రమ్,శంకర్‌లు ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పేషెంట్లకు పాలు,బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పటి నుంచి చిరంజీవి వీరాభిమానని గత 30 సంవత్సరాల నుండి మెగా ఫ్యామిలీ హీరోల పుట్టిన రోజు వేడుకలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటానన్నారు.తెలుగు ప్రజల ఆరాధ్యదైవంగా తెలుగు చలనచిత్ర సీమలో మకుటంలేని మహారాజుగా ఉన్న మెగాస్టార్ నిండు నూరేళ్లు పుట్టిన రోజు జరుపుకోవాలని రోగులకు పండ్లు,పాలు,బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అలాగే జనసేన నాయకులు భాస్కర్ మాట్లాడుతూ చిరంజీవి అభిమానులుగా మేం చిరంజీవి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.సినిమాలోనే కాకుండా నిజజీవితంలో కూడా చిరంజీవి రక్తదానం,నేత్రదానం లాంటి సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా కరోనా సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు నెలకొల్పి ఎంతో మందికి ఆక్సిజన్ కొరత లేకుండా వారి ప్రాణాలు కాపాడారన్నారు.ఎవరి అండదండలు లేకుండా చిత్రపరిశ్రమలో మెగాస్టార్‌గా ఎదిగిన చిరంజీవి ఎంతో మందికి ఆదర్శప్రాయుడన్నారు.ఈ కార్యక్రమంలో ఆచారి,రాజు,సుధాకర్,కాశీం తదితరులు పాల్గొన్నారు.

## బసవన్నకు జలాభిషేకం



**బనగానపల్లెరూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామ పెద్దలు, ప్రజలు యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి వారి సన్నిధిలో గల బసవన్నకు సోమవారం జలాభిషేకం నిర్వహించారు. ముందుగా గ్రామ ప్రజలు మంగళవాయిద్యాలతో పండ్లు,పూలు,కర్పూరంతో వెళ్లి శ్రీ ఉమామహేశ్వరస్వామికి అభిషేకం చేసి యాగంటి దేవస్థానంలోని చిన్నకోనేరు నందు గంగమ్మకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం దేవాలయ ప్రాంగణంలోని బసవన్నకు జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ వాన దేవుడి కోసం గత కొన్ని సంవత్సరాల నుంచి సాంప్రదాయంగా ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు.ఇక్కడ బసవన్నకు జలాభిషేకం చేస్తే వర్షాలు వస్తాయని రైతుల నమ్మకమన్నారు.జలాభిషేకంలో బసవన్న పై కొన్ని వేల బిందెలతో నీళ్ల పోస్తూ ఉంటే ఆలయ ప్రాంగణమంతా నీటితో నిండిపోయి ఆలయం కింద ఉన్న పెద్ద కోనేరుకు ఆ నీరు చేరేంతవరకు జలాభిషేకం చేయడం జరుగుతుందన్నారు.

## దిగువపాడు శ్మశానవాటికలో సౌకర్యాలు కల్పించండి

**కర్నూలురూరల్,ఆగస్టు22,ప్రభాతవార్త:** కర్నూలు మండలం దిగువపాడు గ్రామంలో ఎస్సీ మాదిగ ఉపకులానికి సంబంధించిన శ్మశానవాటికలో ముల్లపొదలు పెరిగి శ్మశానంలోనికి ప్రవేశించడానికి వీలులేకుండా అడ్డుగా ఉన్నాయి.అలాగే శ్మశానంలో నీటి బోరు కూడా వేయించాలని,శ్మశానం చుట్టు ప్రహరిగోడను నిర్మించాలని కర్నూలు జిల్లా ఏపీఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రెడ్డిపోగు విజయ్‌కుమార్ మాదిగ సోమవారం కర్నూలు నగరంలో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ మధుబాబు,వెంకటేశ్వర్లు,జగన్,జీవన్,రాజు,స్టీఫెన్,మనోజ్,చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులు

**దేవనకొండ ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని చెన్నకేశవస్వామి వారి ఆలయ పునర్ని ర్మాణంలో భాగంగా సోమవారం ఆలయ గోపురం పై శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహం తయారు చేస్తున్నారు.ఆలయ పునర్నిర్మాణపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి ఆలయ నిర్వహకులు తెలిపారు.

## సేవ ద్వారానే అందరికి చేరువ

**గోనెగండ్ల ఆగస్టు 22 ప్రభాతవార్త :** చిరు అభిమానులు సేవ ద్వారానే ప్రజలకు,యువతకు చేరువ కావాలని మెగా ఫ్యాన్స్ సేవా సమితి మండల అధ్యక్షుడు మాలిక్,ఇస్మాయిల్,బిగ్‌బాస్ అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో చిరంజీవి 67వ జన్మదిన వేడుకలను చిరు అభిమానులు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంఫిణీ చేశారు.ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు ప్రసంగించారు.అంతకు ముందు గ్రామంలో చిరు అభిమానులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ సేవా సమితి మండల నాయకులు గానుగ హాజీవలి ,దూద్‌పీర ,కైలుట్ల, సుభాన్, మాబాషా,మహమ్మద్,షేక్షవలి,కాసీం,పులికొండ,గూడురు సాదిక్, ఆస్మాన్, మహబుబ్‌భాషా, వెంకటేష్, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**ఆదోనిలీగల్, ఆగస్టు22, ప్రభాతవార్త ;** అధిక ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హోటల్ బీమాస్ నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దస్తగిరినాయుడు, బీసీ నాయకులు మాట్లాడుతూ ఆదోనిలో ఉన్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. అడ్మిషన్ ఫీజు, డొనేషన్స్, బిల్డింగ్ ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. వీటిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సాయిబాబా, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మాన్వి దేవేంద్రప్ప, డివిజన్ గౌరవ సలహాదారులు ధణాపురంశేషన్న, మరియాని చెన్నబసప్ప, రాజేశ్వరరావు, షేక్షావలి, తిమ్మప్ప, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ‘ఉద్యానశాఖ భవన నిర్మాణానికి స్థల పరిశీలన’



**కొలిమిగుండ్ల, ఆగష్టు 22, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో రైతులు పండించిన ఉద్యాన పంటల సేకరణ నిమిత్తం కలెక్షన్ సెంటర్ భవన నిర్మాణానికి రూ.15లక్షలు నిధులు మంజూరైనట్లు హార్టికల్చర్ అధికారిణి, ధరణి పెర్కొన్నారు. ఈమేరకు సోమవారం వెలుగు ఎపిఎం విజయగోపాల్, మండల వ్యవసాయాధికారిణి శారాదదేవి తదితరులు కలిసి భవన నిర్మాణం కోసం వెలుగు కార్యాలయ సమీపంలో స్థలాన్ని పరాశీలించారు. ఈ కలెక్షన్ సెంటర్ వల్ల రైతులు పండించిన పంటలను ఇక్కడ విక్రయించడంతో పాటు, నిల్వ వుంచుకొనే అవకాశం వుంటుందని అన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ



**కల్లుదేవకుంట(మంత్రాలయం),ఆగష్టు 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న పాఠశాలలోని విధ్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ రవీంద్రారెడ్డి సోమవారం ఆకస్మిక తనికీ చేశారు.ప్రభుత్వం విధ్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా రూ.కోట్ల నిధులను వెచ్చిస్తోంది.అయితే ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరి కారణంగా విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్న సమాచారం మేరకు గ్రామ సర్పంచ్ ఈ తనిఖీ చేపట్టారు.ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం వండుతున్నారా లేదా అనే విషయాలను విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి విధ్యార్థి వద్దకు వెళ్ళి భోజనం గురించి వివరాలు సేకరించారు.విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట ఏజెనీ ్సలను,ఉపాధ్యాయులను కోరారు.విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందించని పక్షంలో వంట ఏజెనీ ్సలపై చర్యలు తీసుకోవడానికిజిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని హెచ్చరించారు.

## 26న ఛలో నంద్యాల కలెక్టరేట్



**వెలుగోడు,ఆగష్టు 22,ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ కాంట్రాక్ట్ సిబ్బంది మరియు స్వచ్ఛభారత్ కార్మికులు తమ సమస్యల సాధనకై ఈ నెల 26న ఛలో నంద్యాల కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టినట్లుగా పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతు తమ న్యాయ సమ్మత డిమాండ్లు టెండర్ల విధానాన్ని రద్దు చేయాలి, జీఓయంయస్ నెం.132, 680లను అమలు చేయాలి, అరియర్స్ బకాయిలు చెల్లించాలి, చట్టబద్దత సెలవులు అమలు చేయాలి, చదువు అనుభవం కలిగిన కార్మికులకు సచివాలయంలో ఉదోయగం కల్పించుట,ఉద్యోగ భద్రత, గ్రీన్ అంబాసిడర్లకు ఉద్యోగ భద్రత, పెండింగ్‌లో ఉన్న 6 నెలల బకాయిలు, 2015లో హైకోర్టు ఇచిచన తీర్పును అమలు చేయాలి వంటి డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని లేని పక్షంలో సెప్టెంబర్ 1నుండి సమ్మె చేపడుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, శాంతమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆజాదీకా అమత్ మహోత్సవ్ కార్యక్రమం




**నందికొట్కూరు, ఆగష్టు 22,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత ప్రభుత్వ సమాచార మరియు ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డు ఆఫీసు కర్నూలు వారు అసిస్టెంట్ డైరెక్టర్ శివహరినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు స్వాతంత్రం సిద్ధించడానికి ఎందరో వీరుల త్యాగఫలమని, ఆనాటి నుండి నేటి వరకు మనదేశం అనిన రంగాలలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. విద్యార్థులు మంచి విదాయవంతులై దేశ పురోభివృద్ధికి తోడ్పాడాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృపుపోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధా ్యయులు జి.శ్రీధర్‌బాబు, సి.డి.పి.ఓ.శ్రీమతి కోటేశ్వరి, బాలికల ఉన్నత పరిషత్ హైస్కూల్ ప్రాధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉషారాణి, ఉపాధ్యాయులు ఎ.రాంమోహాన్, డి.గోపాల్, డి.యం.సలీం, కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## 18 కి.మీ యూరియా బస్తాను మోసిన యువరైతు



**వగరూరు(మంత్రాలయం),ఆగష్టు 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన ఓ యువరైతు ఓ యూరియా బస్తాను 18 కి.మీ మోసి రికార్డు సృష్టించాడు.వివరాల మేరకు గ్రామానికి చెందిన వీరేష్ అనే యువరైతు ఎమ్మిగనూరులోని ఓ ఎరువుల దుకాణంలో 50 కెజీల యూరియా బస్తాను కొనుగోలు చేశాడు.ఎమ్మిగనూరు నుండి వగరూరు గ్రామం వరకు సుమారు 18 కి.మీ తన భుజాలపై మోసుకొని కాలినడకన మూడు గంటల 40 నిమిషాల కాలంలో తమ గ్రామానికి చేరుకున్నాడు.విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు వీరేష్ ధైర్య సాహసాలకు మెచ్చుకొని గ్రామంలో దండోరా వేయించి వీరేష్‌ను పూలమాలలతో గ్రామంలో ఊరేగించారు.

# మహానందీశ్వరస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు



మహానందీశ్వరుని దర్శనార్థం వస్తున్న పాణ్యం ఎమ్మెల్యే

**మహానంది, ఆగష్టు 22, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనం వచ్చిన వారికి ఆలయ ఇఓ చంద్రశేఖర్ స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశీర్వవ చనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, టెంపుల్ఇన్‌స్పెక్టర్ శశిదర్‌రెడ్డి తదితరులున్నారు.

# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి

**అవుకు, ఆగస్టు22, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా పల్లకి ఊరేగింపు సోమవారం జరిగింది. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి అవుకు కమిటీ సారథ్యంలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకలు సోమవారం సాయంత్రం మండలంలోని వీధుల వెంట పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో మేళతాళాలు, కోలాటం, గోపికలు, చిన్నికృష్ణుడు వంటి వేషాలతో సందడి చేస్తూ ఊరేగింపు సాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అవుకు ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు చల్లా విక్రాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. అంతేకాకుండా కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, తాడిపత్రి, మీర్జాపల్లి, రామిరెడ్డిపల్లి, బందార్‌పల్లి మొదలైన కమిటీలు పాల్గొనడం జరిగింది.

# గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తా : ఎమ్మెల్యే



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లెరూరల్, ఆగస్టు22, ప్రభాతవార్త:** హిందువుల ఆరాధ్యదైవం, తొలి పూజలు అందుకునే వినాయకుని ఉత్స వాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయం ప్రాంగణంలోని పొదుపు భవనంలో ఈనెల 31వ తేది నుంచి సెప్టెంబర్ 4వరకు ఐదు రోజులపాటు జరిగే వినాయక చవితి పండుగ, ఉత్స వాలు, నిమజ్జన ఏర్పాట్ల పై పట్టణంలోని ఎంపిడివో, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, ఫైర్, గ్రామ పంచాయతీ శాఖలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్స వ కమిటీ అధ్యక్షులు దమ్మాల వెంకటస్బుయ్య, కార్యదర్శి లాయర్ మాధవరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పట్టణంలో, మండలంలో వినాయక చవితి ఉత్స వాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్విఘ్నంగా జరిగేలా సహకారం అందించాలని అధికారులకు సూచించారు. మండపాల నిర్వాహకులు కూడా అధికారులు చెప్పే సూచనలు పాటించి వినాయక చవితి పండుగ ను, ఉత్స వాలను, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా చేసుకోవాల న్నారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునేవారు ప్రతి మండపానికి ఒక కమిటీని ఏర్పాటుచేసుకుని ఆయా శాఖ అధికారుల తో సమన్వయంగా ఉంటూ ఉత్స వాలను జరుపుకోవాలన్నారు. విగ్రహాల వద్ద శానిటేషన్ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు చేపట్టాలని గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు. అలాగే విగ్రహాల వద్ద విద్యుత్ సౌకర్యానికి ఎటువంటి ఆటంకం లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ అధికారుల పై ఉందన్నారు. నిమజ్జనం రోజున వినాయక ఊరేగింపుకు ఎలాంటి ఆటంకం లేకుండా వన్ వే ట్రాఫిక్ ఉండేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఎప్పటిలాగే బనగానపల్లె-టంగుటూరు రహదారిలోని కైప చెరువులో నిమజ్జనం చేసేందుకు జయజ్యోతి సిమెంట్ యాజమాన్యం సహకారంతో క్రేన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వినాయక విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ వారు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పట్టణ, మండల కేంద్ర గణేష్ ఉత్స వ సమితి ముంద్రించిన ఉత్స వ కార్యక్రమాల కరపత్రాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో శివరామయ్య, తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి, విద్యుత్ ఏఈలు శ్రీనివాసులు, గజ్జయ్య, సీఐ సుబ్బరాయుడు, ఎస్ఐ రామిరెడ్డి, ఫైర్ స్టేషన్ అధికారి నరసింహులులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహ కారంతో తాము ఉత్స వాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు. సమావేశంలో పంచాయతీ ఈవో ఖలీల్, వీహెచ్‌పీ నంద్యాల డివిజన్ సభ్యుడు మోహన్‌రెడ్డి, సమాచార కార్యదర్శి టి.జగన్నాథరెడ్డి, లాయర్ మూల నాగేశ్వరరెడ్డి(లాయర్ బాబు)ఈసారి ఎల్లయ్య, సురేష్, కృష్ణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు బచ్చు శరత్‌చంద్రకుమార్, పొలూరు కృష్ణ, నీలి ప్రభాకర్, నీలి వెంకటేశ్వర్లు, కైప ప్రతాప్‌రెడ్డి, మండలంలోని గణేష్ మండప నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టెండర్లు లేకుండా, కౌన్సిల్ అమోదం లేకుండా
# పనులు ఎలా చేశారు?
### - రూ.8లక్షల పనులకు కౌన్సిల్ అనుమతులున్నాయా?

**నంద్యాల, ఆగష్టు 22, ప్రభాతవార్త:** నంద్యాల మున్సి పల్ కార్యాలయంలో అవినీతి విలయతాండవం చేస్తోంది. ప్రజలు సమసయలు పట్టని మున్సిపాలిటి అనేక రకాలుగా వింత వింత పోకడలతో పోవడం విశేషం. వివరాల మేరకు వెళ్లితే నంద్యాల మున్సి పల్ కార్యాలయంలో ఈ ప్రోక్యూర్‌మెంట టెండర్లు లేకపోయినా, కౌన్సిల్‌లో అనుమతులు లేకపోయినా, లక్షల్లో పనులు చేస్తున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. మున్సి పల్ కౌన్సిల్‌లో అజెండా పొందుపరిచి కౌన్సిల్ అనుమతి పొందినతరువాత పనులు మొదలుపెట్టాలి. కానీ ఈ మున్సి పాలిటి పరిధిలో అలా జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నపనికి కూడ లక్షలు ఖర్చు అయినట్లు అధికారులు చెప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో మొదటిగా మున్సి పల్ కమిషనర్ చాంబర్ సుమారు రూ.4లక్షలతో నూతన హంగులతో ఏర్పాటు చేశారని కౌన్సి ల్ అనుమతులు లేకుండా ఈ రూ.4 లక్షలు ఏఖాతాల వేశారో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు సాక్షాత్తు మున్సి పల్ చైర్మన్ చాంబర్ గోడలు పగుళ్లు ఇచ్చి ప్రమాదకరంగా ఉన్నాయని సంబంధిత అధికారులకు ఏడాది క్రితం నుంచి మరమ్మత్తులు చేయాలని చెప్పినా నేటికి అమలుకునోచుకోలేదనే అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. కమిషనర్ చాంబర్‌ను యుద ప్రాతిపదికను పనులు చేపట్టడం చైర్మన్‌చాంబర్‌ను పట్టించుకోకపోవడం అంతార్యమేమిటో అధికారులకే తెలియాలి. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అజాదీకా అమృత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రదాన కూడల్లో నేతల విగ్రహాల చుట్టు మరియు మున్సి పల్ కార్యాలయంలో మరికొన్ని చోట్ల రాత్రి సమయంలో మిరుమిట్లు కొలిపే కాంతులతో విద్యుత్ లైట్లను అమర్చారు. మూడు రోజులు వేసిన లైటింగ్ బాడిగ ఖర్చు సుమారు రూ.4లక్షలు అని అరోపణలు వినిపిస్తున్నాయి. లైటింగ్‌సెట్‌లు కొత్తవి కొన్నా లక్షరూపాయలకు మించి కావని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అత్యవసరం పేరిట ప్రజాధనాన్ని వృదా చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో ప్యాచ్‌వర్కుల్లో కూడ అవినీతి రాజ్యమేలిందని అరోపణలున్నాయి. మున్సి పల్ కార్యాలయంలో అంతా గోప్యమే. టౌన్ ప్లానింగ్ విభాగంలో 14 శాతం పైసలపై విచారణ జరుగుతుందని తెలుస్తోంది.

# 'నేటి నుండి బెలుంలో గడప గడపకూ మన ప్రభుత్వం- అంబటి'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 22, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలో బెలుం గ్రామంలో నేడు(మంగళవారం) గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం అవుతుందని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండల అధికారులు పాల్గొంటారని అన్నారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని గడప గడపకూ మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని అంబటి గుర్విరెడ్డి పిలుపునిచ్చారు.

# గోనెగండ్లలో ఘనంగా వాల్మీకి విగ్రహప్రతిష్ట



గోనెగండ్లలో పూజలు అందుకుంటున్న వాల్మీకి మహర్షి

**గోనెగండ్ల ఆగష్టు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో శ్రీరామకాలనీలో సోమవారం వాల్మీకి, గణపతి, శ్రీరామచంద్ర స్వామి, అంజినేయ విగ్రహాలు మరియు ధ్వజస్థంభం, శిఖర ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి సంఘం నాయకులు పెద్దఎత్తున హజరయ్యారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఉత్సర విగ్రహాలను గ్రామ పురవీదుల గు ండా ఊరేగించారు. 20వ తేదీన మూల గణపతి పూజ, యగశాల ప్రవేశం, జలదివాసం, 21వ తేదీన మండప ఆరాధన పూజలు, మూలమంత్ర హోమములు, పంచసూక్తహోమం, మహమంగళహారతి, 22వ గోపూజ, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈపూజా కార్యక్రమాలు శాస్రోక్తంగా పురోహితులు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పార్థసారధి, వాల్మీకి కర్పోరేషన్ డైరెక్టర్ మధుసూధన్, టీడీపీ నాయకులు గుడిసె కృష్ణమ్మ, గ్రంధాలయ ఛైర్మన్ సుబాష్‌చంద్రబోస్, టీడీపీ జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌నాయుడు, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ రామేష్‌నాయుడు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు, కౌలుట్లయ్యనాయుడు, చెన్నల రాయుడు, మురళినాయుడు, బడేసానాయుడు, ఎల్ఐసీ రంగస్వామి హజరై పూజలు నిర్వహించారు.

## కూలడానికి సిద్దంగా ఉన్న
# విద్యుత్‌స్థంబాన్ని మార్చండి



కూలడానికి సిద్దంగా ఉన్న విదు ్యత్

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీ సమీపంలో ఉన్న గుడ్‌షెప్పర్డ్ స్కూల్ పాఠశాల సమీపంలో విద్యుత్ స్థంభం కిందికి వరిగి పడిపోవడానికి సిద్దంగా ఉందని ఎస్‌డిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షెక్ కరిముల్లా అరోపించారు. ఈపాఠశాల పక్కన ఉండడంతో ప్రతిరోజు విద్యార్థులు వందల మంది విద్యార్థులు అటుఇటు తిరుగుతుంటారని రాకపోకలు సాగిస్తుంటారని వాహనదారులు కూడ ప్రయాణిస్తుంటారని ఏ సమయంలో విద్యుత్ స్థంభంపడిపోయే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలంకూడ రావడంతో అధికారులు వెంటనే స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు.

# ఈ-క్రాప్ నమోదులో అలసత్వం వద్దు



ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏవో హేమసుందరరెడ్డి

**గడివేముల ఆగస్ట్ 22 ప్రభాతవార్త :** పంట నమోదు తోనే రైతన్నలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుతాయని వ్యవసాయాధికారి హేమసుందరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన గడిగరేవులలో ఈ-క్రాప్ నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ... సెప్టెంబర్ 5లోగా ప్రతి ఒక్క రైతు విధిగా ఖరీఫ్‌లో తాము సాగుచేసిన పంటను వ్యవసాయ సహాయకుల సాయంతో నమోదు చేయించుకోవాలన్నారు. ఇప్పటికీ చాలా మంది ముందుకు రాకపోవటంతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందన్నారు. సర్వర్ వేగవంతంగా పనిచేస్తున్నందున అన్నదాతలు సహకరించి రిజిస్ట్రేషన్, క్షేత్రస్థాయి ఫోటో, వేలిముద్రల దశల్ని పూర్తి చేయించుకుని రసీదు పొందాలన్నారు. పలు గ్రామాల్లో విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## సహకార సంఘ ఉద్యోగుల న్యాయమైన
# సమస్యలను పరిష్కరించాలి



**నంద్యాల రూరల్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు వీరభద్రుడు, సుబ్బారావు, మునాఫ్, సువర్ణచార్యులు అన్నారు. సోమవారం సహకార సంఘాల ఉద్యోగుల పిలుపుమేరకు సహకారా అధికారి కారా ్యలయాల వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా యునియన్ నాయకులు మాట్లాడుతూ జిఒనం.36 ప్రకారం సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికి పే స్కేల్ అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. సంఘాలలో ఏర్పడిన ఖాళీపోస్టులను అక్కడే పనిచేసే సీనియర్ ఉద్యోగులతో మాత్రమే భర్తీచేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిగా సహకార సంఘ ఉద్యోగుల పదవివిరమణ వయస్సు 62 సంవత్సరాలు పొడిగించాలని వారు డిమాండ్ చేశారు. జిఒ నం.36 విడుదలయి మూడు సంవత్సరాలు అయినప్పటికి వారు మొద్దనిద్రలో ఉన్నారని అరోపించారు. తమ డిమాండ్లు త్వరలో పరిస్కారం చూపాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అందోళనకు సిద్దమవుతామని తెలిపారు. అనంతరం సహకారం సంఘం అధికారికి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, వ్యవసాయ సంఘం నాయకులు పుల్లా నరసింహులు, ఉద్యోగులు ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట దిగుబడులు తగ్గడానికి
# భూయజమానుల పర్యవేక్షణలోపము - ఎడిఎ



మాట్లాడుతున్న ఎడిఎ నిరంజన్

**కోవెలకుంట్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త :** వ్యవసాయ సబ్ డివిజన్‌లో వరి పంట దిగుబడులు బాగా తగ్గడానికి ఒకే ఒక కారణము రైతుల పర్యవేక్షణ లోపమేనని ఎడిఎ నిరంజన్ చెప్పారు. సబ్ డివిజన్ కార్యాలయంలో అయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్‌లో సబ్ డివిజన్ పరదిలో 19850హెక్టార్లు సాగు చేయాల్సి ఉందని చెప్పారు. అయితే ఇప్పటి వరకు 8500 హెక్టారు మాత్రమే సాగు అయిందని ఎడిఎ చెప్పారు. ఇందులో ప్రదానంగా మొక్కజొన్న, మినుము, పత్తి, మిరప, సోయాబిన్ పంటలు సాగు చేశారని చెప్పారు. అయితేఈ మాసాంతము లోపు 9000హెక్టార్లలో వరి పంటను సాగు చేయవచ్చుని చెప్పారు. అయితే సబ్ డివిజన్‌లో పరిదిలో దాదాపు 15000హెక్టార్లకు పైగా వరి సాగు చేసేవారు కదా అన్న ప్రశ్నికు సమాదానము రైతులు వరి పంట సాగు సమయంలో పర్యవేక్షణ లోపణ సరిగా లేక పోవడముతో దిగుబడులు బాగా తగ్గాయని అందుకే వరి సాగు విస్తీర్ణము బాగా తగ్గుతుందని చెప్పారు. రైతులు నాట్టు సమయంలోపర్యవేక్షణ లోపముతో పాటు చదరను మీటరుకు తక్కువ కుదర్లు పెట్టడము వలన పలవంతమైన పీలకలు తగ్గి దిగుబడులు తగ్గుతున్నాయని చెప్పారు. అలాగే కుదవుకు 2-3 మొక్కల చొప్పునచదరపు మీటరుకు 33కుదుళ్లు ఉండేలా యజమానుల చర్యలు తీసుకోవడము లేదని చెప్పారు. ఎరువులుయాజమాన్య గురించి మాట్లాడుతూసాదారణంగా ప్రతి కాంప్లెక్సు ఎరువులో నత్రజని బాస్వరము వివిద మోతాదులలో ఉండును పంటను బట్టి ఎరువులను ఎంపిక చేసుకోవాలన్నారు. అన్ని పంటలకు డిఎపి ఎరువు అవసరము లేదన్నారు. డిఎపిలో ఉన్న పోషకాలు అన్ని కాంప్లెక్సు ఎరువుల్లో ఉంటాయని చెప్పారు. అపదారాలు పంటలకు గందకము ఉండటము వలన 20-20-13 ప్రయోజన కరముగ ఉంటుందని చెప్పారు. ఒకే రకమైన కాంలప్లెక్సు ఎరువులుకాకుండా ఎకరానికి పోషకాలను బట్టి రెండు కాంప్లెక్సు ఎరువులను కూడా ఈవాడుకోవచ్చున్నారు. వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న పథకాలురైతుల కోసం వ్యవసాయ శాఖలో పొలంబడి జాతీయ అహార భద్రత పథకము రైతు భరోసా పియం కిసాన్ పథకము ఈక్రాప్ బుకింగ్, వ్యవసాయ యాంత్రీకరణ ,గ్రామ స్థాయిలో పంటరుణాలు లభ్యము అవుతున్నాయని చెప్పారు. అలాగే రైతు పండించే పంటలను తప్పక నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ క్రిప్ బుకింగ్‌ను పంటల నష్ట పరిహారము, పంటల కొనుగకులుకు సున్నా వడ్డీకి ప్రామాణికంగా చేశారని చెప్పారు. 2022-23 సంవత్సరములో భీమా గురించి మాట్లాడుతూ ప్రస్తుతము వైయస్ఆర్ ఉచిత పంటలబీమా కొనసాగుతున్నదని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకము కొనసాగుతున్నదని చెప్పారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే
# ప్రభుత్వానికి పతనం తప్పదు-ఎస్ఎఫ్ఐ

**పత్తికొండ, ఆగస్టు22, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి పతనం తప్పదని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, మండల కార్యదర్శి చిన్న ఈరన్నలు ప్రభుత్వానికి సూచించారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో 2018 నుండి విడుదల చేసిన మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు, నూతన మెస్ చార్జీలు పెంచాలని, ఖాళీగా ఉన్నటువంటి టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని తక్షణమే ఆపివేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేకపోయారన్నారు. జగ నన్న కాలనీలో లైబ్రెరి నిర్మాణాలు చేపడతామని ఇంతవరకు వాటి నిర్మాణం కోసం భూమి పూజలు కూడా మొదలుపెట్టలేదన్నారు. ఇలాంటి ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చి విద్యార్థులకు మేనమామ అని చెప్పుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పిన మేనమామగా మిగిలిపోయారన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లు ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం స్థానిక ఎంఈవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, ఆదర్శ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంటనమోదు చేయించుకోవాలి

**అవుకు, ఆగస్టు22, ప్రభాతవార్త:** ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని అవుకు మండల వ్యవసాయాధికారి ఈ.ప్రసాదరావు సోమవారం తెలిపారు. మండలంలోని మెట్టుపల్లె గ్రామంలో జరుగుతున్న పంటనమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు పంటనమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా వారు సాగుచేసిన పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలైన పంటబీమా, పంటనష్టపరిహారం, మార్కెట్‌యార్డులలో పంట విక్రయాలు వంటి వాటికి ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా పంటనమోదు చేయించుకోవాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్ నంబర్ తీసుకుని వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి పంటనమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లె గ్రామ వ్యవసాయ సహాయకుడు మహేం ద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది నుంచి ఎస్ఎస్‌సి పరీక్షల్లో 6 పేపర్లు
### - జిఓ విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి

**నంద్యాల విద్య, ఆగష్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస కరణలో భాగంగా 2022-23 సంవత్సరంలో జరిగే పదవ తరగతి పరీక్ష ప్రశ్నపత్రాలను అరుపేపర్లకు కుదిస్తు సోమవారం జిఓ నం. 136ను విడుదల చేస్తు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బుడితి రాజశేఖర్ విడుదల చేశారు. జిఓలోని వివరాల మేరకు సిసిఇ పద్ధతి ప్రకారం 6 నుంచి 10 తరగతి వరకు 11 పేపర్లను అమలులోకి తెచ్చారు. అయితే కోవిడ్ ఉన్న 2021-22 సంవత్సరాల్లో 7 పేపర్లను అమలులోకి తెచ్చారు. జీవశాస్త్రం, బౌతికశాస్త్రం వేరు వేరు ప్రశ్నపత్రాలను రూపొందించారు. ఈఏడాది జరిగే పదవ తరగతి ప్రశ్నపత్రంలో ఎస్ఇఈఆర్‌టి సూచనల మేరకు 6 పేపర్లను మాత్రమే రూపొందించాలని ఇచ్చిన నివేదిక ప్రకారం సిబిఎస్ఇ పరీక్షల మాదిరి నిర్వహించాలని సూచించారు. ఫిజికల్ సైన్స్, బయాలాజికల్ సైన్స్ ఒకే ప్రశ్నపత్రం ఉంటుందని, జవాబు పత్రాలు మాత్రం వేరువేరుగా ఉంటాయి. జవాబు పత్రాలు దిద్దేందుకు అనుకూలంగా ఈఏర్పాటు చేసినట్లు ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. విద్యాశాఖలలోని సంబందిత అధికారులు ఈ ఉత్తర్వులను అమలుచేయాలని అదేశించారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**బండిఆత్మకూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారని ఎంపిడిఓ వాసుదేవగప్తా ఒకప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి మండలస్థాయి అధికారులు తమ ప్రగతి నివేధికలతో హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు విధిగా హాజరుకావాలని కోరారు.

# అర్హులైన పేదలందరికి ఇళ్లపట్టాలు పంపిణి చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

**ఓర్వకల్లు, ఆగష్టు 22, ప్రభాతవార్త:** గుట్టపాడు గ్రామంలో అర్హులైన పేదలందరికి ఇళ్లపట్టాలు పంపిణి చేస్తామని టిడిపి వారు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ధర్నా చేపట్టనున్నారని గ్రామ వైసీపీ నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం జగనన్న లేఅవుట్‌లో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇళ్లపట్టాలు పంపినిచేయడానికి అలస్యం జరిగినమాట వాస్తవమేనని ఓర్లకల్లు సమీపాన స్థల సేకరణలో కొందరు ఆ స్థలం మాది అంటూ కోర్టుకు వెళ్లడం వల్ల అలస్యం అయిందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సహకారంలో గ్రామంలో అర్హులైనప్రతి ఒక్కరికి ఇళ్లస్థలాలు పంపిణి చేస్తామన్నారు. సెప్టెంబర్ 10న 300 ఇంటిస్థలాలు పంపిణి చేస్తామని తెలిపారు. పరిశ్రమల్లో భూములు కోల్పోయిన ప్రతిరైతుకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారని ప్రతిఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కొందరు టిడిపి వారు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, అయ్యపురెడ్డి, గడ్డం శ్రీనివాసరెడ్డి, రామకృష్ణుడు తదితరులు పాల్గొనా ్నరు.

# నూతన సచివాలయం నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్, అధికారులు

**కల్లుదేవకుంట(మంత్రాలయం), ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో నూతన సచివాలయం, రైతుభరోసా కేంద్రాల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రవీంద్రారెడ్డి, పిఆర్‌జెఈ నరసింహులు ఆధ్వర్యంలో సోమవారం స్థల పరిశీలన చేశారు. ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కనున్న ప్రభుత్వ స్థలంలోనే ఈ భవనాలను నిర్మించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. సచివాలయ నిర్మాణానికి సుమారు రూ.40 లక్షలు, రైతుభరోసా కేంద్ర నిర్మాణానికి రూ.21.80 లక్షలు పంచాయతీరాజ్ నిధులు మంజూరైనట్లు సర్పంచ్ పేర్కొన్నారు. త్వరలోనే ఈ నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తామని సర్పంచ్ తెలిపారు. త్వరితగతిన భవన నిర్మాణాలను పూర్తిచేసి వీలైనంత తొందరగా ప్రజలకు నూతన సచివాలయంలో సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ వెల్లడించారు. వీరివెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ కవిత, గ్రామ సేవకుడు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# నానో యూరియా వల్ల అధిక దిగుబడులు



సహాయకులకు సూచనలు ఇస్తున్న రాజశేఖర్

**బండిఆత్మకూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త:** నానో యూరియాను ప్రభుత్వం అమోదించిందని నానో యూరియాను వాడడం వల్ల అధిక దిగుబడులు వస్తాయని సోమవారం బండిఆత్మకూరు రైతుభరోసా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నానోయూరియా లభ్యత మొక్కలలో 20 నుంచి 25 రోజులు ఉంటుందన్నారు. సాంప్రదాయ యూరియా వల్ల పంట ఏపుగా పెరుగుతుందని నానో యూరియా వాడడం వల్ల అలాంటి సమస్య ఉండదన్నారు. నానో యూరియాను పొలంబడి కార ్యక్రమంలో వాడి సాంప్రదాయ యూరియాకు నానో యూరియాకు వ్యత్యాసం చూపించి రైతులకు అవగాహన కలి ్పంచాలని అన్నిగ్రామాల వ్యవసాయ సహాయకులకు తెలిపారు. ఇఫ్‌కో మేనేజర్ మధు మాట్లాడుతూ సాంప్రదాయ యూరియా వల్ల గాలి నీరు, నేల కలుషితం అవుతుందన్నారు. నానో యూరియా వాడడం వల ్ల అలాంటి ఇబ్బంది లేదన్నారు. ఒకలీటర్ నీటిలో 4 మి.మి. నానో యూరియాను పిచికారి చేసుకోవాలన్నారు. 500 మి. లీటర్ల నానో యూరియ ధర 240లు అన్నారు. ఈకార్యక్రమంలో మార్ క్‌ఫెడ్ డిఎం నాగరాజు, మండల వ్యవసాయ అధికారి అయూబ్‌బాష, అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు అమ్మకూడదు

**దేవనకొండ ఆగష్టు 22 ప్రభాతవార్త :** ఫర్టిలైజర్ దుకాణదారులు ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు అమ్మకూడదని వ్యవసాయశాఖ అధికారి సురేష్‌బాబు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన దేవనకొండలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణం తనాఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన పురుగు మందులను మాత్రమే అమ్మలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు, సూచనలు ధిక్కరించిన వారి యొక్క లైసెన్సులు రద్దు చేసి దుకాణం సీజ్ చేస్తామని అన్నారు. ముఖ్యంగా ప్రతి షాపులోనూ పురుగు మందుల ధరల వివరాలను పట్టికలో ఉంచాలన్నారు. రైతులు కొన్న ఎరువులు, పురుగుల మందులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు.

# ఈరన్నస్వామికి చక్రస్నానం



స్వామివారికి పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

**పత్తికొండ, ఆగస్టు22, ప్రభాతవార్త:** పత్తికొండ ఈరన్నస్వామి దేవస్థానంలో నాల్గవ సోమవారాన్ని పురస్కరించుకోని స్వామి వారికి పల్లకిలో నాలుగు స్తంభాల కూడలి వరకు అక్కడి నుండి హంద్రీనీవా కాలువ వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామి వారికి చక్రస్నానం చేయించారు. అనంతరం తిరిగి దేవస్థానం వరకు పల్లకిలో తీసుకు వెళ్లారు. అనంతరం దేవస్థానం వద్ద భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసంలో ఆకు పూజలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు స్వామివారికి నిర్వహించడం జరిగింది. దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరే ఎన్‌సీసీ



**ఆదోనిలీగల్, ఆగస్టు22, ప్రభాతవార్త ;** మానవజాతి క్రమశిక్షణ ఎంతో అవసరమని, దానిని దేవుడు అనుగ్రహించిన వరమని కర్నూలుకు చెందిన ఎన్‌సీసీ కంపెనీ కమాండెండ్ కల్నల్ చైతన్యరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆదోనిలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులకు ఎన్‌సీసీ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు ఎన్‌సీసీని పురస్కరించుకుని రన్నింగ్, ఎత్తు, శారీరక దృఢత్వాన్ని పరిశీలించి ఎంపిక చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభద్రతలో కూడా ఎన్‌సీసీ పాత్ర ఎంతో ముడిపడి ఉందని, వారివారి ఉద్యోగాల్లో ఈ ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలుకు చెందిన స్టాఫ్ నాయుడు, సోహన్‌లాల్, అశోక్‌కుమార్, రాజ్‌కుమార్, ఆదోనికి చెందిన ఎన్‌సీసీ అధికారులు రవి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచే 'గడప గడపకు మన ప్రభుత్వం'

**గడివేముల ఆగస్ట్ 23 ప్రభాతవార్త-** ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన, పరిష్కారానికి ప్రవేశపెట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం మండల పరిధిలో నేటి నుంచి ప్రారంభం అవుతున్నట్లు ఎంపీడీవో విజయసింహారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు గనిలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కార్యక్రమాన్ని మొదలు పెట్టనున్నారు. సర్వసభ్యసమావేశం వాయిదాఈ నెల 25వ తేదీన జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశాన్ని 30కి వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో విజయసింహారెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని గుర్తించి హాజరు కావాలన్నారు.

